www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 2  సంచిక -346  ఆదివారం 9 మార్చి 2025  ఎడిటర్ : మారేపల్లి అశోక్  పేజిలు -4 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## పదేళ్లలో మహిళల భద్రతకు ప్రాధాన్యతనిచ్చాం



**క్రూరమైన నేరాల్లో మరణశిక్షను విధించేలా చట్టాలను సవరించామన్న మోదీ**

**మహిళల నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందన్న ప్రధాన మంత్రి**

**మహిళలు గ్రామీణ ప్రాంతాల ఆత్మగా అభివర్ణించిన నరేంద్ర మోదీ**

న్యూఢిల్లీ,,మార్చి 8 ప్రజావినికిడి:
తమ ప్రభుత్వం మహిళల భద్రతకు ప్రాధాన్యతను ఇచ్చిందని, అందుకే అత్యాచారం వంటి క్రూరమైన నేరాల్లో మరణశిక్షను విధించేలా చట్టాలను సవరించామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుజరాత్‌లోని నవసారిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, మహిళల నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందని అన్నారు. అమ్మాయిలు ఆలస్యంగా ఇంటికి వస్తే తల్లిదండ్రులు ప్రశ్నిస్తుంటారని, కానీ అబ్బాయిల విషయంలోనూ అలాగే ప్రశ్నించాలని వ్యాఖ్యానించారు. మహిళల భద్రతకు ప్రాధాన్యతను ఇచ్చి, నిబంధనలు, చట్టాలను

## కోటి మంది మహిళలకు లక్షకోట్ల రుణం అందిస్తాం

**ఇందిరా మహిళా శక్తి సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి**



హైదరాబాద్: మార్చి 8 ప్రజావినికిడి:
పదేళ్లుగా రాష్ట్రానికి చంద్రగ్రహణం పట్టిందని, ఇప్పుడు చంద్రగ్రహణం తొలగడంతో తెలంగాణ మహిళలు స్వేచ్ఛగా ఉన్నారని సిఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆడబిడ్డలు రా ణీరుద్రమ, చాకలి ఐలమ్మల స్ఫూర్తితో మహిళా శక్తిని చాటారని, రాష్ట్ర రాజధానిలో ఆడబిడ్డలు తమ ఆత్మగౌరవాన్ని చాటుతున్నారని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపా రు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీదని, సోనియాగాంధీ చట్టసభ ల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించారని, ఇప్పటికై నా రాజకీయాల్లో మహిళలు రాణించాలని సిఎం రే వంత్‌రెడ్డి పిలుపునిచ్చారు మిగతాది 2లో...

**మహిళా సంఘాలకు..**

**రైస్ మిల్లులు, గోదాములు**

**గురుకులాలకు పౌష్టికాహార**

**సరఫరా బాధ్యత మహిళా సంఘాలకే**

**ఆడపడుచుల ఆశీర్వాదంతో**

**చంద్రగ్రహణం తొలగింది**

**మహిళలజీవితాల్లో కొత్త వెలుగులు**

**స్వయం సహాయకసంఘాల**

**సభ్యుల వయోపరిమితి సడలింపు**

**కనిష్ఠం 18 నుంచి15కు తగ్గించాలి**

**గరిష్ట వయస్సు 60 నుంచి 65కు పెంచాలి**

**ఇందిరామహిళా శక్తి మిషన్2025 ఆవిష్కరించిన ముఖ్యమంత్రి**

## హిందీ భాషను బలవంతంగా రుద్దడం లేదు

**తెలంగాణలో ఓట్లు, జనాభా తగ్గినా ఒక్క పార్లమెంటు స్థానం తగ్గదు: రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి కౌంటర్**

**నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణపై స్టాలిన్, రేవంత్ వ్యాఖ్యలను ఖండించిన కిషన్ రెడ్డి**

**కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 10 జాతీయ రహదారులను పూర్తి చేశామని వ్యాఖ్య**




## రైల్వే పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు ఇవ్వండి

**కాజీపేట కేంద్రంగా డివిజన్ ఏర్పాటు చేయాలి**

**రైల్వేశాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌కు రాష్ట్ర మంత్రులు వినతి**

హైదరాబాద్,మార్చి 8 ప్రజావినికిడి:
రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు ఇవ్వాలని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌కు రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, వరంగల్ ఎంపీ కడియం కావ్య విజ్ఞప్తి చేశారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని కోరారు. కాజీపేట కేంద్రంగా డివిజన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మిగతాది 2లో...



## ఎస్ఎల్‌బీసీ వంటి క్లిష్టమైన ప్రమాదం ఎక్కడా జరగలేదు



**: ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**చివరి 50 మీటర్లలో సహాయక చర్యలకు ఇబ్బందులు వస్తున్నాయని వెల్లడి**

**రోబోలతో సహాయక చర్యలు చేపట్టాలని చూస్తున్నట్లు వెల్లడి**

హైదరాబాద్:మార్చి 8 ప్రజావినికిడి:
ఇప్పటి వరకు జరిగిన సొరంగ ప్రమాదాల్లో ఎస్ఎల్‌బీసీ ప్రమాదం చాలా క్లిష్టమైందని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సొరంగం 14 కిలోమీటర్ల మేర ఉందని, చివరి 50 మీటర్లలో సహాయక చర్యలు చేపట్టేందుకు ఇబ్బందులు వస్తున్నాయని తెలిపారు. అక్కడ సహాయక చర్యలు చేపడితే రెస్క్యూ ఆపరేషన్ చేసేవారికి కూడా ప్రమాదమేనని ఆయన అన్నారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాదస్థలం వద్ద సహాయక చర్యలపై ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చివరి 50 మీటర్లలో రోబోల సహాయంతో సహాయక చర్యలు చేపట్టాలని చూస్తున్నామని తెలిపారు. కేరళ జాగిలాలతో అన్వేషిస్తే ఒకచోట ముగ్గురు ఉన్నట్లుగా గుర్తించామని అన్నారు. ఆచూకీ తెలియకుండా పోయిన వారి కుటుంబాలను ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

## వ్యవసాయ మార్కెట్లలో సామాన్యులకు ఇసుక విక్రయం

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



హైదరాబాద్:మార్చి 8 ప్రజావినికిడి:
సామాన్యులకు ఇసుక అందుబాటులోకి తీసుకురావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని వ్యవసాయ మార్కెట్లలోనూ ఇసుకను అందుబాటులోకి తీసుకురావాలని చెప్పారు. ప్రజాభవన్‌లో రెవెన్యూ రిసోర్స్ మొబైల్‌జేషన్ సబ్ కమిటీ సమావేశం భట్టి అధ్యక్షతన శనివారం జరగగా సమావేశంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాలకు ఉద్దేశించిన ఇసుక, మైన్స్ శాఖలను అత్యంత ప్రాధాన్యత కలిగినవిగా వివరించారు. ఇసుకకు సంబంధించి ఐటీడీఏలతో త్వరగా ఒప్పందం చేసుకోవాలని మంత్రులు సూచించారు. ప్రస్తుతం ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంలో ఇసుకను ప్రజలకు అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఆదాయం ఆర్జించే శాఖల్లో లోపాలు అరికట్టాలని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని అధికారులు సాధించాలని మంత్రులు సూచించారు.

## హామీల్లో కోతలు..

**రైతులపై వంచన ఒక్కటే రేవంత్‌కు తెలుసు**

మహిళలకు రూ. 2500 ఇస్తానని ఇప్పటికీ అతీగతీ లేదు : హరీశ్‌రావు




## వరగంల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**ఎస్ఆర్ఎస్‌పి కాలువల పడ్డ కారు**

**ప్రమాదంలో తండ్రి, కుమారుడు, కుమార్తె మృతి**

**బతికి బయటపడ్డ భార్య**



# కోటి మంది మహిళలకు లక్ష కోట్ల రుణాలు అందిస్తాం

(మొదటి పేజీ తరువాయి)
మహిళా స్వయం సహాయ క సంఘాలను బలోపేతం చేసినప్పుడే రాష్ట్రం ఆర్థికం గా పురోగమిస్తుందని ఆయన తెలిపారు. కోటిమంది మహిళలకు లక్ష కోట్ల రుణం అందిస్తామని సిఎం రేవంత్ తెలిపారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేసినప్పుడే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ వన్ ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని ఆయన అన్నారు. టన్నెల్ కూలితే, పంటలు ఎండితే బిఆర్ఎస్ నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారని, వాళ్ల పైశాచిక ఆనందం కోసం తనను తిడుతున్నారని, ప్రజలకు కష్టం వస్తే ఆదుకోవడానికి ప్రయత్నించాలని ఆయన సూచించారు. మీ అనుభవంతో సూ చన చేయాలని, కానీ, పైశాచిక ఆనందం పొందడం మం చిది కాదని, పైశాచిక ఆనందం పొందేవారు బాగుపడినట్టు చరిత్రలో లేదన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్ర భుత్వ పాఠశాలలు ఉండాలని వాటి నిర్వహణ మహి ళా సంఘాలకు అప్పగించామని ఆయన తెలిపారు. కోటి 30లక్షల జతల స్కూల్ యూనిఫాం కుట్టే పనిని ఆడబిడ్డలకు అప్పగించామని ఆయన పేర్కొన్నారు. మహిళా సంఘాల సమావేశాల కోసం ప్రతి జిల్లా కేంద్రంలో రూ. 25 కోట్లతో ఇందిరా మహిళా శక్తి భవనాలను నిర్మిస్తున్నామన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చేందుకు సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌లను వారికి అప్పగించామని, ఆర్టీసి బస్సులకు మహిళలను యజమానులను చేస్తున్నామని ఆయన తెలిపారు. ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసికి అద్దెకు ఇచ్చి మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగేందుకు ప్రభుత్వం సహకరిస్తోం దన్నారు. రాబోయే రోజుల్లో వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులకు మహిళలు యజమానులు కాబోతున్నారని ఆయన తెలిపారు.

సమాజానికి సేవచేయాలని మహిళలకు సిఎం రేవంత్ సూచించారు. మహిళలకు అండగా నిలబడింది ఇందిరమ్మ రాజ్యం కాదా ఒక్కసారి ఆలోచించాలని మహిళలకు సిఎం రేవంత్ పిలుపునిచ్చారు. ఆడబిడ్డల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోందని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రతి మండలంలో మహిళలకు రైస్ మిల్లులు, గోడౌన్స్‌ను నిర్మించే బాధ్యత తాను తీసుకుంటానని, మిల్లుల్లో ధాన్యాన్ని బొక్కుతున్న పందికొక్కులకు, దొంగలకు బుద్ధి చెబుతామని ఆయన పేర్కొన్నారు. మహిళలకు ప్రభుత్వమే స్థలం ఇస్తుందని, రుణాలు ఇస్తుందని, మీరే గోడౌన్స్ నిర్మించుకోవాలని, వ్యాపారవేత్తలుగా మారాలని, మీకు ప్రభుత్వం అండగా ఉంటుందని సిఎం రేవంత్ పిలుపునిచ్చారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే బాధ్యత తనదని, ఇందిరా మహిళా శక్తి అంటే ప్రపంచానికే ఆదర్శంగా నిలబడేలా తీర్చి దిద్దుతామని సిఎం రేవంత్ అన్నారు. ఆనాటి ఇందిరమ్మ శక్తి, ఎన్టీఆర్ యుక్తి ఈ నాటి మీ రేవంతన్న స్ఫూర్తితో మీరు ముందుకు వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. కార్పొరేట్ కంపెనీలతో పోటీ పడేలా మీరు వ్యాపారాల్లో ముందుకెళ్లాలని ఆయన సూచించారు. తెలంగాణను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని తాను ప్రయత్నిస్తున్నానని ఆయన తెలిపారు.

రూ.22 వేల 794 కోట్ల 22 లక్షల చెక్కు అందజేత ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు (2,82,552 సంఘాలు) 22 వేల 794 కోట్ల 22 లక్షల రూపాయల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందచేశారు. మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులకు లోన్ బీమా, ప్రమాద బీమా పథకాల ద్వారా రూ.44 కోట్ల 80 లక్షలను



( రూ.44,80,00,000) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంఘాలకు అందజేశారు. మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోయే సోలార్ ప్లాంట్స్‌కు వర్చువల్‌గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇందిరా మహిళాశక్తి మిషన్-2025 పాలసీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు.

150 ఆర్టీసి అద్దె బస్సులను ప్రారంభించిన సిఎం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ సమీపంలోని పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తొలివిడతలో 150 ఆర్టీసి అద్దె బస్సులకు సిఎం పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. అక్కడ మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన వివిధ ఉత్పత్తుల స్టాళ్లను మంత్రులు సీతక్క, పొన్నం తదితరులతో కలిసి సిఎం రేవంత్ సందర్శించారు. మహిళా పెట్రోల్ బంకుల నమూనాలు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించబోయే సోలార్ ప్లాంట్ల నమూనాలను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వహకులను సిఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజుకు రూ.15 వేల వ్యాపారం జరుగుతోందని నిర్వాహకులు సిఎంకు వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, సిఎస్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. పది సంవత్సరాలు పరిపాలన చేసిన బిఆర్ఎస్ ఏరోజు మహిళా అభ్యున్నతి గురించి, డ్వాక్రా సంఘాల అభివృద్ధి గురించి పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. 2004 నుంచి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి పెద్ద పీట వేశామన్నారు. వడ్డీ లేని రుణాలు ఇచ్చి కంటికి రెప్పలా కాపాడుకున్నామని డిప్యూటీ సిఎం తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రారంభించిన ఐకెపి పథకాన్ని గత బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. ఐకెపి, స్వయం సహాయక సంఘాల గురించి మాట్లాడటానికి కూడా అసెంబ్లీలో గత పాలకులు ప్రతిపక్ష పార్టీ నాయకులకు సమయం ఇవ్వకుండా నియంతృత్వంగా వ్యవహారించారన్నారు. పది సంవత్సరాల రాష్ట్ర బడ్జెట్ ఆదాయం, చేసిన ఏడు లక్షల కోట్ల అప్పును పంది కొక్కుల తిన్నారే తప్పా, మహిళల ఆర్థిక సాధికారతకు ఏమి చేయలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఒదిరమ్మ రాజ్యం వస్తే ఆశలు నెరవేరుతాయన్న మహిళల ఆకాంక్షలను ప్రజా ప్రభుత్వ నెరవేరుస్తుందని ఆయన హామీనిచ్చారు. సమాజంలో సగభాగం ఉన్న మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా విధానపరమైన నిర్ణయాలు తీసుకొని ఈ ఏడాది 20వేల కోట్ల రుణాలు వడ్డీ లేకుండా ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయిస్తే ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ రూ.20వేల కోట్లు ఇవ్వడం సాధ్యమేనా అంటూ హేళన చేస్తూ నవ్వారని ఆయన వాపోయారు. పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పాలకులు పందికొక్కుల్లా ప్రభుత్వ ఖజానాను తిన్నారని ఆయన ఆరోపించారు. పది సంవత్సరాల కాలంలో కనీసం రూ.10 వేల కోట్లు కూడా మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వలేదని ఆయన అన్నారు. కానీ, రూ.20వేల కోట్ల రుణాలు వడ్డీ లేకుండా ఇస్తామని చెప్పిన ప్రజా ప్రభుత్వం రూ.21 వేల కోట్ల రూపాయలు ఇచ్చిందని, 21 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేకుండా రుణాలు ఇవ్వడం అనేది ఆషామాషీ కాదని ఆయన తెలిపారు.

# హిందీ భాషను బలవంతంగా రుద్దడం లేదు

హైదరాబాద్:**మార్చి 8** ప్రజావినికిడి:
నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణపై కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. తెలంగాణలో ఓట్లు, జనాభా తగ్గినప్పటికీ ఒక్క పార్లమెంటు స్థానం కూడా తగ్గదని స్పష్టం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ నియోజకవర్గాల పునర్విభజనపై అసంబద్ధంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. హిందీ భాషను ఎవరి పైనా బలవంతంగా రుద్దడం లేదని స్పష్టం చేశారు. తప్పుడు ప్రచారం చేయవద్దని హితవు పలికారు.

హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రీజినల్ రింగ్ రోడ్డు గురించి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో చర్చించినట్లు చెప్పారు. ఫైనాన్స్‌కు సంబంధించిన ట్రైపార్టీ అగ్రిమెంట్ జరగాల్సి ఉందని ఆయన అన్నారు. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని గడ్కరీకి విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో 10 జాతీయ రహదారులను పూర్తి చేశామని ఆయన తెలిపారు. పార్లమెంటు సమావేశాల అనంతరం ఈ పది జాతీయ రహదారులను ప్రారంభిస్తామని వెల్లడించారు. ఈ రహదారుల ప్రారంభోత్సవానికి గడ్కరీ రానున్నారని చెప్పారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం విషయమై కూడా గడ్కరీతో చర్చించామని, భూసేకరణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం 50 శాతం వ్యయాన్ని భరిస్తుందని అన్నారు. ఫ్లై ఓవర్ల కింద భూసేకరణను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయాలని అన్నారు. అప్పుడే రోడ్డు వేయడానికి ఆస్కారం ఉంటుందని తెలిపారు.

ఆరు ప్రాంతాల్లో భూసేకరణ పూర్తి కాకపోవడంతో అంబర్‌పేట ఫ్లైఓవర్ కింది భాగం పూర్తి కాలేదని వెల్లడించారు. జనగాం - దుద్దెడ మార్గంలో రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేస్తే త్వరగా రోడ్డు పూర్తి చేస్తామని ఆయన అన్నారు. ఖమ్మం - విజయవాడ మధ్య వెంకటాయల్లి నుండి బ్రాహ్మణపల్లి వరకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. తెలంగాణ ప్రయోజనాల గురించి కాంగ్రెస్ తమకు చెప్పాల్సిన అవసరం లేదని కిషన్ రెడ్డి అన్నారు.

రేవంత్ రెడ్డి అధికారంలోకి రాకముందు ఎన్నో హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేదని విమర్శించారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నారని అన్నారు. కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం వేగంగా జరుగుతోందని కిషన్ రెడ్డి తెలిపారు. వచ్చే ఏడాది నుంచి ఉత్పత్తి ప్రారంభం కానుందని చెప్పారు.

# వ్యవసాయ మార్కెట్లలో సామాన్యులకు ఇసుక విక్రయం

2025-.26 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకునే లక్ష్యాలు వాస్తవానికి దగ్గరగా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. హైదరాబాద్ నగరంలో కాలుష్య కారకమైన పరిశ్రమలను అవుటర్ రింగ్ రోడ్డు దాటించాలని గతంలోనే నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ఆ నిర్ణయాన్ని వేగవంతంగా అమలు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. క్యాబినెట్ సబ్ కమిటీలో తీసుకున్న నిర్ణయాలను ఆయా శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలు, సెక్రటరీలు ప్రతినెల ప్రగతిని సమీక్షించాలని ఆదేశించారు. ఆ ప్రగతి వివరాలను ప్రతి మూడు నెలలకు క్యాబినెట్ సబ్ కమిటీకి వివరించాలని కూడా ఆదేశించారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, ఈ నేపథ్యంలో ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను విస్తృతంగా అన్వేషించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి, మంత్రుల వద్ద ఉన్న ప్రధాన అంశాలకు సంబంధించిన విషయాలపై శ్రద్ధ పెట్టి ఉన్నతాధికారులుఫాలోఅప్ చేసుకోవాలని, వాటిని క్యాబినెట్ ముందుకు తీసుకొచ్చేందుకు చొరవ చూపాలని కోరారు. ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, మై న్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, రెవెన్యూ, ఎక్సైజ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్ఎంఎ రిజ్వి, ట్రాన్స్‌పోర్టు కమిషనర్ సురేంద్రమోహన్, రిజిస్ట్రేషన్ కమిషనర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి, ఇండస్ట్రీస్ కమిషనర్ విష్ణువర్ధన్, హౌసింగ్ ఎండి గౌతం, కమర్షియల్ టాక్స్ కమిషనర్ హరిత తదితరులు పాల్గొన్నారు.

# వరగంల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

వరంగల్,:**మార్చి 8** ప్రజావినికిడి: జిల్లాలో శనివారం ఘోర ప్రమాదం జరిగింది. స్వగ్రామానికి బయలుదేరిన ఓ కుటుంబాన్ని మార్గ మధ్యలోనే మృత్యువు కాటేసింది. ఈ ఘటనలో తండ్రి, కుమార్తె, కుమారుడు మృతి చెందగా, భార్య ప్రాణాలతో బయటపడింది. వివరాల్లో వెళితే.. వరంగల్ జిల్లా నెల్లికుదురు మండలం మేచరాజుపల్లికి చెందిన ప్రవీణ్ కుటుంబంతో సహా హనుమకొండలో ఉంటున్నారు. శనివారం స్వగ్రామానికి వెళ్లేందుకు భార్య, పిల్లలతో కలిసి కారులో బయలుదేరారు. సంగెం మండలం తీగరాజుపల్లి వద్దకు రాగానే ప్రవీణ్‌కు ఛాతీలో నొప్పి వచ్చింది. దీంతో వరంగల్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుందామని వెనుదిరిగారు. యూటర్న్ తీసుకుంటున్న క్రమంలో కారు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న ఎస్ఆర్ఎస్పీ కాల్వలో పడింది. కాల్వలో కొట్టుకుపోతున్న కృష్ణవేణిని స్థానికులు గమనించి రక్షించారు. సాయివర్ధన్ (2) అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రవీణ్ (34), కుమార్తె చైత్రసాయి(4) గల్లంతయ్యారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు కాలువలో నీటి ప్రవాహన్నా తగ్గించి గాలింపు చేపట్టారు. అగ్నిమాపక సిబ్బంది, స్థానికుల సాయంతో కారుతో పాటు గల్లంతైన ఇద్దరి మృతదేహాలను వెలికి తీశారు.

# రైల్వే పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)
మహబూబ్ నగర్ జిల్లా దివిటిపల్లిలో జరిగే కార్యక్రమానికి హాజరవుతున్న ఆయనను శనివారం శంషాబాద్ విమానాశ్రయంలో రాష్ట్ర మంత్రులు కలిశారు. దాదాపు అరగంట సేపు రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులపై చర్చించారు. మంత్రుల విజ్ఞప్తిపై అశ్విన్ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ఎంపీ కడియం కావ్య విజ్ఞప్తి మేరకు వరంగల్ కు రింగ్ రోడ్డు ఇస్తామని మంత్రి ఒప్పుకున్నారని చెప్పారు. కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని కోరినట్టు చెప్పారు. వికారాబాద్ రైల్వేలైన్ పెండింగ్‌లో ఉందని, డోర్నకల్-భద్రాచలం రైల్వే లైన్ పెండింగ్ లో ఉందని చెప్పారు. నస్కల్-హసన్ పర్తి- చింతలపల్లి లైన్ గురించి అడిగామన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వరంగల్ ను అభివృద్ధి చేస్తామని మాటలతో కోటలు కట్టింది తప్ప పని చేయలేదన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. దశాబ్దాల కాలంగా పెండింగ్లో ఉన్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ రైల్వే డివిజన్ సహా తదితర అంశాలపై విజ్ఞప్తి చేశామని చెప్పారు. బీజేపీ తరపున కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కోరారు. వరంగల్ లో ఎయిర్ పోర్టు అందుబాటులోకి వస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ.. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పారు. రైల్వే డివిజన్ గా మార్చాలన్న అంశాన్నీ ప్రస్తావించామని ఆమె చెప్పారు. కాకతీయ టెక్స్టైల్ పార్కుకు కావలసిన విధంగా రైలు మార్గాలను ఏర్పాటు చేయాలని రైల్వే అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ ,టెక్స్టైల్ ఇండస్ట్రీ మధ్య కావలసిన రైల్వే లైన్ పై పార్లమెంటు సమావేశాల్లో చర్చించనున్నట్టు కావ్య చెప్పారు.

# హామీల్లో కోతలు.. రైతులపై వంచన ఒక్కటే రేవంత్‌కు తెలుసు

## మహిళలకు రూ. 2500 ఇస్తానని ఇప్పటికీ అతీగతీ లేదు : హరీశ్‌రావు

హైదరాబాద్:**మార్చి 8** ప్రజావినికిడి:మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్పి కోతలు కోసిన రేవంత్ రెడ్డి.. ఏడాదిన్నర పాలనలో మహిళలను చేసింది ఎడతెగని వంచనే అని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో మహిళలు కోటీశ్వరులు కాదు.. అప్పులపాలయ్యే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మిగిలింది ఎడతెగని వేదనే. మహిళలను కోటీశ్వరులను కాదు, కనీసం లక్షాదికారులుగా చెయ్యని చేతగాని సర్కారు మీది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఏడాదిన్నర పాలనలో మహిళలకు ఏం చేసారని నేడు వేడుకలు నిర్వహిస్తున్నారు అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఏటా 20వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇస్తామని ఎన్నికల సమయంలో ఊదరగొట్టారు. చేసింది గోరంత, చెప్పుకునేది కొండంత అన్నట్లుంది కాంగ్రెస్ తీరు. డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఇచ్చిన సమాధానం ప్రకారం, సుమారు రూ. 5 వేల కోట్ల వడ్డీ లేని రుణాల బకాయి ఉంది. బకాయిలే చెల్లించని కాంగ్రెస్ ప్రభుత్వం, ఐదేళ్లలో లక్ష కోట్ల రుణాలు ఎలా ఇస్తుంది? కాంగ్రెస్ ప్రభుత్వ తీరు వల్ల మహిళలు కోటీశ్వరులు కాదు, అప్పుల పాలయ్యే పరిస్థితి వచ్చిందని హరీశ్‌రావు విమర్శించారు. 'మహిళలకు ప్రతి నెలా రూ. 2500' ఇస్తామని ఆరు గ్యారెంటీల్లో మొట్ట మొదటి హామీగా చెప్పి ఏడాదిన్నరగా అమలు చేయని రేవంత్ సర్కారు, ఈరోజు ఇందిరా మహిళా శక్తి పేరిట వేడుకలు నిర్వహించడం సిగ్గుచేటు. మహాలక్ష్మి పథకం కింద రాష్ట్రంలోని ప్రతి మహిళకు బకాయి పడ్డ రూ. 37,500 ఎప్పుడు చెల్లిస్తారు? రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటితే, చేతలు మాత్రం గడప దాటవు అని మరోసారి నిరూపితమైంది. గ్యారెంటీలు, 420 హామీలు అని అన్ని వర్గాల ప్రజలను మోసం చేసినట్లే రేవంతు సర్కారు, మహిళలను దారుణంగా వంచించింది. ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా, కేసీఆర్ గారు మహిళా సంక్షేమం, సాధికారత, స్వయం సమృద్ధి కోసం ప్రారంభించిన పథకాలకు మంగళం పాడారు అని హరీశ్‌రావు విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంలో కేసీఆర్ కిట్టు బంద్ అయ్యింది. కేసీఆర్ న్యూట్రీషన్ కిట్ బంద్ అయ్యింది. బతుకమ్మ చీరెలు బంద్ అయినయి. ఆరోగ్య లక్ష్మి బంద్ అయ్యింది. ఆరోగ్య మహిళ బంద్ అయ్యింది. పించన్ల పెంపు బంద్ అయ్యింది. కడుపు కోతలు మల్లా పెరిగినయి. పెరిగిన క్రైం రేటుతో ఆడబిడ్డలకు భద్రత కరువైంది. నోటిఫికేషన్లు రాక, యువతుల ఉద్యోగ కలల సాకారం ప్రశ్నార్థకమైంది. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినవి అమలు చేయకుండా ఇన్నాళ్లూ కాలం వెల్లదీసారు. ఇప్పుడమో అన్నీ చేసినట్లు, మహిళలను కోటీశ్వరులను చేసినట్లు కోట్లు ఖర్చు చేసి ప్రచారం చేసుకుంటున్నారు. ఎన్నికలకు ముందు అరచేతిలో వైకుంఠం, అధికారంలోకి వచ్చాక అబద్దాలు ప్రచారం చేసుకుంటం అన్నట్లుంది కాంగ్రెస్ వైఖరి అని హరీశ్‌రావు మండిపడ్డారు. మీ అభయహస్తం మేనిఫెస్టోలో చెప్పి, ఏడాదిన్నరగా మాట తప్పిన హామీలను గుర్తు చేస్తున్నాను. మహాలక్ష్మి కింద ప్రతి మహిళకు నెలకు రూ. 2500. ఇప్పటికీ అమలు లేదు. సంవత్సరానికి 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇస్తమన్నరు. అతీగతీ లేదు. 18 ఏళ్లు పైబడి, చదువుకునే ప్రతీ యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్ ఇస్తమన్నరు. ఊసే లేదు. ఆడబిడ్డ పెళ్లికి లక్ష ఆర్థిక సాయంతో పాటు, తులం బంగారం ఇస్తామన్నరు. జాడే లేదు. మహిళా పారిశ్రామికవేత్తల కోసం నైపుణ్య శిక్షణా కేంద్రంతో పాటు, ప్రత్యేక నిధి ఏర్పాటు చేస్తమన్నరు. పత్తాలేదు. డ్వాక్రా సంఘాలకు పక్కా భవనాలు నిర్మిస్తం అన్నరు. ప్రస్తావన లేదు. పుట్టిన ప్రతి ఆడ బిడ్డకు ఆర్థిక సాయంతో కూడిన 'బంగారు తల్లి' పథకాన్ని పునరుద్దరిస్తం అన్నరు. పథకమే లేదు. అంగన్‌వాడీ టీచర్లకు నెలసరి వేతనం 18,000 లకు పెంచుతూ, ఇపిఎఫ్ పరిధిలోకి తెచ్చి ఉద్యోగ భద్రత కల్పిస్తం అన్నరు. ఆలోచనే లేదు. ఆశా వర్కర్లకు తక్షణమే వేతనాలు పెంచుతం అన్నరు. సోయి లేదు. ఇందులో ఒక్క హామీని అమలు చేయకుండా, నేడు వేడుకలు జరుపుకోవడం నవ్విపోదురు గాక నాకేంటి సిగ్గు అన్నట్లుందని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి..

**మాజీ కౌన్సిలర్ పులిమామిడి లతాశ్రీ శ్రీశైలం గౌడ్..**

**చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకి సేవ..**

**మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఘన సన్మానం..**

**దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం..**





ప్రజావినికిడి,(షాద్ నగర్):
మహిళలు అన్ని రంగాల్లో ముందున్నప్పుడే కుటుంబంతో పాటు దేశం అభివృద్ధి సాధిస్తుందని 6వ వార్డ్ మాజీ కౌన్సిలర్ పులిమామిడి లతాశ్రీ శ్రీశైలం గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు.శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ,జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో,భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు.భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీరామ నామస్మరణ మార్మోగింది.ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, అర్చకులు కృష్ణ, ప్రమోద్,సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాజీ కౌన్సిలర్ పులిమామిడి లతాశ్రీ శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో దేవాలయానికి వచ్చిన మహిళలను శాలువాలతో ఘనంగా సన్మానించి మహిళా దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు చదువుతోపాటు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ మగవారితో సమానంగా పోటీ పడాలని సూచించారు. మహిళా సాధికారతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె కోరారు.అనంతరం భక్తులకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్,ఎంసాని నర్సింలు, జి.వసంతరావు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్,శంకర్ గౌడ్, ఆగీరు శేఖర్,కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ,వీర్లపల్లి కృష్ణయ్య,లక్ష్మికాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య,వీఆర్వో బచ్చన్న, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్,పద్మా వెంకటేష్,గోరియా నాయక్,కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్,రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్,మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య,భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళా శక్తి.. జాతీయ శక్తి..

**అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు..**

**షాద్ నగర్ మహిళా పోలీసులకు సన్మానించిన బిజెపి నాయకులు..**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి**





ప్రజావినికిడి,(షాద్ నగర్):
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, సమాజానికి అహర్నిశలు సేవలందిస్తున్న మహిళా ఎస్ ఐ కానిస్టేబుళ్లను సన్మానించడంగర్వంగా భావిస్తున్నాము.వారి కృషి, ధైర్యం, నిబద్ధత మనందరికీ స్ఫూర్తిదాయకం. మహిళల శక్తిని గౌరవించుతూ, ప్రోత్సహిస్తూ ముందుకు సాగుదాం.!అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా షాద్ నగర్ పట్టణంలో మహిళా పోలీసులను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ఘనంగా సన్మానించి,మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.వారితో పాటు ప్యాట అశోక్,చెట్ల వెంకటేష్,మల్చలం రాము,జె నర్సింహా,గజ్జల ప్రవీణ్,సత్యనారాయణ,కాసోజు శివ, గోపాల్ నాయక్,లింగయ్య,కిరణ్ గౌడ్,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,మహిళలు,భూగర్భం లోని మైనింగ్ సెక్టార్లలో మొదలుకోని అంతరిక్షం లో స్పెస్ వాక్ వరకు అన్ని రంగాలలో రానిస్తున్నారని ఉన్నారని అన్నారు.జగతికి మూలం మహిళ అని , మహిళలకునిత్యం అండగా ఉంటూ మహిళలను గౌరవించుకుందాం అని అన్నారు.
మహిళల సాధికారత జరిగినప్పుడు సమాజం అద్భుతంగా అభివృధి జరుగుతుందని అన్నారు.
మహిళల భద్రత కోసం పోలీసులు నిర్విరామంగా కృషి చేస్తున్నారని తెలిపారు.ఉద్యోగ, ఉపాధి,వ్యాపారాల కోసం,ఇతర పనుల నిమిత్తం ఈ ప్రాంతానికి వస్తున్నవారు ప్రశాంతంగా ఉంటున్నారంటే కారణం పోలీసులున్నారు. ఎప్పుడూ పోలీసులపైనే ఆధారపడకుండా..ప్రతి మగవాడు ప్రతి మహిళను తమ ఇంట్లో ఒక ఆడబిడ్డలాగా చూస్తే మహిళలు క్షేమంగా ఇంటికి తిరిగి రాగలుగుతారని చెప్పుకొచ్చారు. ఇటీవలి కాలంలో మత్తు మన జీవితాలను చిత్తు చేస్తోందని..మన గౌరవాన్ని తగ్గిస్తోందన్నారు. మాదకద్రవ్యాల నుంచి ఈ సమాజాన్ని చైతన్యవంతంగా మార్చాలన్నారు. మహిళల రక్షణకు, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. 'మరోసారి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, మహిళలను ఎదగనిద్దాం.. మహిళలను గౌరవిద్దాం.. మహిళలను ఆత్మ గౌరవంతో తలెత్తుకొని తిరుగనిద్దాం' అని అన్నారు. ఇందులో భాగంగా ఎస్ ఐ సుశీల,హెడ్ కానిస్టేబుల్ పద్మ,శిరీష, తిరుపతమ్మ, రమాదేవి, రాజేశ్వరికు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి,బహుమతులు అందజేశారు.

# పీడన,అణిచివేత,శ్రమ దోపిడీకి వ్యతిరేకంగ తిరుగుబాటే

**శ్రామిక మహిళ అంతర్జాతీయ దినోత్సవం... ఎం.చంద్రశేఖర్... సిఐటియు జిల్లా నాయకులు..**



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం పురస్కరించుకుని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి మున్సిపల్ వార్డు ఆఫీసు వద్ద సిఐటియు ఆధ్వర్యంలో శ్రామిక మహిళ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.గత 20 సంవత్సరాలుగా పారిశుధ్య కార్మికురాలుగా పనిచేస్తున్న నీరుడి రత్నమ్మ సేవలు శ్రమకు పూలమాలతో శాలువా కప్పి సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎమ్ చంద్రశేఖర్,మున్సిపల్ యూనియన్ కార్యదర్శి ఎన్ ఎల్లమ్మ మాట్లాడుతూ,గత ఎంతో కాలంగా పాలకవర్గాలు అంతర్జాతీయ మహిళ దినోత్సవం ఒక ఉత్సవంగా నిర్వహిస్తున్నారన్నారు. వాస్తవానికి 1908 సంవత్సరంలో అమెరికా నగరంలో న్యూయార్క్ సిటీలో మహిళా కార్మికులు 16 గంటల పని దినానికి పీడనకు వ్యతిరేకంగా, సమానమైన పనికి సమాన వేతనం కావాలని,స్త్రీలకు ఓటు వేసే హక్కు కల్పించాలని, స్వేచ్ఛ స్వాతంత్రాల కోసం వేల మంది మహిళా కార్మికులు పాలకులు పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా కదం తొక్కారన్నారు. తర్వాత అనేక దేశాలలో అదే స్ఫూర్తితో శ్రామిక మహిళా దినోత్సవం జరపటం ప్రారంభమైందన్నారు. 1911 వ సంవత్సరం నుండి అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం గా జరపాలని ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ వర్కింగ్ ఉమెన్ సదస్సులో ఏకగ్రీవంగా నిర్ణయించడం జరిగిందన్నారు. 1917లో రష్యాలో మహిళలు ఆహారం మరియు శాంతి కోసం ఓటు హక్కును సంపాదించడం కోసం ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి సాధించారన్నారు. తర్వాత కాలంలో మన దేశంలో అనేక సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా బాల్యవివాహాలు సతీసహగమనం లాంటి దురాచారాలకు వ్యతిరేకంగా అనేకమంది పోరాడారు అన్నారు. సావిత్రిబాయి పూలే, జ్యోతిరావు బాపూలే, రాజా రామ్మోహన్ రాయ్,కందుకూరి వీరేశలింగం,ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ వంటి ఎందరో మహానుభావులు స్త్రీ అభ్యున్నతి కోసం పాటుపడ్డారన్నారు. సమాజంలో సంపద సృష్టించటానికి కీలకంగా మహిళలు ఉత్పత్తిలో పనిచేస్తూ, అదేవిధంగా ఇంటిలో భర్తలు సంపద సృష్టిలో పాల్గొనటానికి సకల సదుపాయాలు సమకూర్చి అదేవిధంగా పిల్లల యొక్క విద్యాభివృద్ధి కోసం పనిచేసే తల్లుల యొక్క పాత్ర సమాజాభివృద్ధికి దేశ అభివృద్ధికి కీలకమైంది అన్నారు.సామాజిక మార్పుకు ప్రధానము విద్య అన్నారు. విద్యను ప్రతి ఒక్కరూ పొందే విధంగా కుటుంబం అలాగే సమాజం,ప్రభుత్వాలు బాధ్యత వహించాలన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు తన కాళ్ళ మీద తను నిలబడే విధంగా చేయగలిగిన శక్తివంతురాలు స్త్రీయే అన్నారు.కావున మహిళల యొక్క హక్కుల కోసం మరియు వరకట్న పీడనకు సమాజంలో ఉన్న దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని తెలియజేశారు. సన్మాన కార్యక్రమంలో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ఎస్సీ సెల్ కన్వీనర్ భూపాల్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కె.లక్ష్మి ,వెంకటయ్య, టి శ్రీనివాస్,జి. నాగరాజు,ఎన్. దుర్గయ్య, యాదయ్య,మౌనిక, జి.సింహాచలం,ఆర్ సువర్ణ జి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల జిల్లాలో ఆశ వర్కర్ పై అత్యాచార ఘటనకు నిరసన.

బాచుపల్లి మండల సిఐటియు ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లాలో ఆశ వర్కర్ పై అత్యాచార ఘటనను నిరసిస్తూ బాచుపల్లి ఎమ్మార్వో ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఏం చంద్రశేఖర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఈ ఘటనకు బాధ్యులైన నిందితులను వెంటనే అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించాలన్నారు.దళిత మహిళా ఆశ వర్కర్ పై అత్యాచారం చేసిన వ్యక్తిపై ఎస్సీ ఎస్టీ అత్యాచార చట్టం క్రింద యేసు నమోదు ఆశ వర్కర్ కుటుంబానికి అట్రాసిటీ అత్యాచార చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలన్నారు మహిళలపై దాడులు అత్యాచారాలను వ్యతిరేకించాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన పోలీసు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు.పని ప్రదేశాల్లో మహిళ కార్మికులు, ఉద్యోగులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వందే అన్నారు. అత్యాచారానికి గురైన ఆశ వర్కర్ కు తగిన న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మహిళల పట్ల రక్షణ వ్యవస్థకు ప్రత్యేకమైన రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు..

**భారతీయ జనతా పార్టీ**

**కేశంపేట మండల అధ్యక్షురాలు రొల్లు రాధిక గౌడ్..**



ప్రజావినికిడి,(కేశంపేట):
కేశంపేట మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల సిబ్బందికి కేశంపేట మండల అధ్యక్షురాలు రొల్లు రాధిక గౌడ్ సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ,ఎక్కడ స్త్రీలు పూజించబడుతారో అక్కడ దేవతలు వసిస్తారు' అన్న భారతీయ సనాతన ధర్మ వారసులంగా,ఆదిపరాశక్తి అవతారాలైన అమృతాన్ని పంచే మాతృమూర్తులైన స్త్రీమూర్తులను ఈ ఒక్క రోజే కాకుండా, ప్రతి నిత్యం ఆమెను గౌరవిస్తూ, ఆమే మాటకు విలువనిస్తూ, కుటుంబాన్ని ముందుకు నడిపే ఆమె సూచనలను సలహాలను పాటిస్తూ, మనం ముందుకు పోవాలని కోరుకుంటూ ప్రతి పనిలో భాగమై సహకారమందిస్తున్న. ఆడది అంటే అవసరం కాదు ఆడదే అట్టే ధైర్యం ఆడవారిని గౌరవించండి అని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు రొల్లు రఘురాం గౌడ్ శక్తి కేంద్రం ఇంచార్జ్ రమేష్ గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నూతనంగా గెలుపొందిన ఇద్దరు ఎమ్మెల్సీ లను ఘనంగా సన్మానించిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..





ప్రజావినికిడి,(షాద్ నగర్):
కేంద్ర మంత్రి వర్యులు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణా రాష్ట్రం లో ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్క కొమరయ్య అలాగే సి అంజిరెడ్డి ఘన విజయం సాధించారు.ఇందులో భాగంగా శనివారంరోజు రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కిషన్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ అలాగే ఎన్నికల్లో ఇంఛార్జ్ లుగా పనిచేసిన ముఖ్య నాయకులతో పాటు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.కార్యకర్తల సమిష్ఠి కృషి తెలంగాణ ఉద్యోగ,ఉపాధ్యా,నిరుద్యోగులు మేధావులు భారతీయ జనతాపార్టీ ని ఆదరించారని ,తెలంగాణా రాష్ట్రం లో కాంగ్రెస్ కు ప్రత్యన్యాయం గా ప్రజలు బిజెపి ని కోరుకుంటున్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అఖండ విజయం సాధించబోతుందని అదేవిదంగా భవిష్యత్ లో తెలంగాణా రాష్ట్రం లో బిజెపి అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారు అని సమావేశములో అభిప్రయం వ్యక్తం చేసింది.సమావేశం అనంతరం ఇద్దరు ఎమ్మెల్సీలను శ్రీవర్ధన్ రెడ్డి ముఖ్య నాయకులతో కలసి ఘనంగా సన్మానించారు.?

## తిరుమల హిల్స్ కాలనీలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం తిరుమల హిల్స్ కాలనీ వారు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొని మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి. అనంతరం తిరుమల హిల్స్ కాలనీ రోడ్లు మరియు కాలనీ మౌలిక సదుపాయాల సమస్యలు పరిష్కరించాలని కాలనీ వారు విన్నవించారు.వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ప్రజలందరికీ ప్రతిరోజు అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మరియు తిరుమల హిల్స్ కాలనీ అధ్యక్షులు గంగుల అంజలి యాదవ్, రాఘవ,సాంబశివ రావు,రాజు,అశోక్, మౌనిక,ప్రసన్న, స్వాతి,సంధ్య,శ్రీదేవి, రోహిణి, మహాదేవపురం కాలనీ అధక్షులు వెంకట్ రెడ్డి, రామ్ చందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, దేవేందర్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎండీ లాయక్, అజయ్,గఫ్ఫార్ , చాంద్, శ్రీనివాస్,చారీ, మహేష్ పాల్గొన్నారు

## పద్మ పూజిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం..



ప్రజావినికిది,(ఎల్బీనగర్):శనివారంరోజు ఎల్బీనగర్ నాగోల్ మెయిన్ రోడ్లో పద్మ పూజిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ పాల్గొనడం జరిగింది.అనంతరం రక్త దాన కార్యక్రమంలో పాల్గొన్న వారికి అభినందించారు. మంచి సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న పద్మ పూజిత ఫౌండేషన్ వారికి అభినందించారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్ కరీం, నాయకులు సుందర్ నారాయణ, తోట మహేందర్ యాదవ్,కొత్త తిరుమల,వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సేన ఆధ్వర్యంలో షాద్‌నగర్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు..

**బీసీ సేన ఆధ్వర్యంలో మహిళల సన్మాన కార్యక్రమం..**

**మున్సిపల్ కార్మికులకు చీరల పంపిణీ..**

**మహిళా శక్తే భారత భవిష్యత్! గౌరవించుదాం.. సాధికారత పెంపొందించుదాం!"**





ప్రజావినికిడి,(షాద్ నగర్):
బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ ఆదేశాల మేరకు, షాద్‌నగర్ అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలను ఘనంగా సన్మానించడంతో పాటు, మున్సిపల్ కార్మికులకు చీరల పంపిణీ చేసి,వారి సేవలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ ,రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, కేశంపేట మండలం మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ తదితర ప్రముఖులు హాజరై,మహిళా సాధికారత, సమాజంలో మహిళల పాత్రపై ఉద్దేశపూర్వకంగా ప్రసంగించారు. సమాజ అభివృద్ధికి మహిళల పాత్ర అమోఘమని, వారిని అన్ని రంగాల్లో ముందుకు తేవాలని కోరారు. మహిళల భద్రత,హక్కుల పరిరక్షణ కోసం బీసీ సేన పూర్తి మద్దతునిస్తుందని స్పష్టం చేశారు. నగర పరిశుభ్రత,ఆరోగ్య రక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న మహిళా కార్మికులను సన్మానించడం,వారికి మద్దతుగా నిలవడం బీసీ సేన ధ్యేయమని తెలిపారు. మహిళలకు సమాన అవకాశాలు అందించేందుకు బీసీ సేన కృషి చేస్తుందని, తద్వారా వారికి ఆర్థిక స్వావలంబన, సామాజిక గౌరవం పెరుగుతుందని చెప్పారు. మహిళా సంక్షేమం,బాలికల భద్రత,ఉద్యోగ అవకాశాలపై మరిన్ని ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ప్రకటించారు. అతిథుల ప్రసంగాలు.. సమాజానికి బలమైన సందేశంఈ కార్యక్రమంలో హాజరైన నాయకులు, మహిళా నేతలు మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, కేవలం నినాదాలు కాదు,నిజమైన సాధికారత కోసం చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. బీసీ సేన మహిళా విభాగం మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టాలని,మహిళా సాధికారత కోసం నిరంతరం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు"మహిళా శక్తి వెలుగులు నింపిన వేడుక!"ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన బాస వరలక్ష్మి నాయకత్వాన్ని అతిథులు ప్రత్యేకంగా ప్రశంసించారు. బీసీ సేన, మహిళా విభాగం, కార్యకర్తలు అందరూ ఏకమై ఈ వేడుకలను ఘనంగా నిర్వహించడాన్ని హర్షించార. "మహిళా సాధికారత మాటల్లో కాదు..కార్యాల్లో చూపుదాం!"సమాజం అభివృద్ధి చెందాలంటే, మహిళలకు గౌరవం పెరగాలి!" బీసీ సేన తరపున,దేశంలోని ప్రతి మహిళా శక్తికి మనఃపూర్వక వందనం! ఈ కార్యక్రమంలో బీసీ సేన షాద్ నగర్ అసెంబ్లీ అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప అసెంబ్లీ కోశాధికారి అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు మాస వరలక్ష్మి ప్రధాన కార్యదర్శి ప్రధాన కార్యదర్శి సౌజన్య ఉపాధ్యక్షురాలు చాకలి ఉమా ప్రచార కార్యదర్శి చెరుకు మమత చందూలాల్ గ షాద్ నగర్ టౌన్ అధ్యక్షులు తంగిడిపల్లి శంకర్ ప్రధాన కార్యదర్శి భూషణ్ నరేష్ అసెంబ్లీ యువజన ఉపాధ్యక్షులు శివ ముదిరాజ్ షాద్నగర్ ప్రధాన కార్యదర్శి మల్కాపురం రవి. ఫరూక్నగర్ మండల అధ్యక్షులు మేకల వెంకటేష్ అసెంబ్లీ కన్వీనర్ పసుపుల సత్యం షాద్నగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి చెన బాల్రాజ్ నరేందర్ శివ బాస రాజేందర్ పాలాభి అంజనేయులు భువనగిరి భాస్కర్. తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్

ప్రజావినికిడి,(అంబర్ పేట్):
అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో బాగ్ అంబర్ పేట్ రామకృష్ణ నగర్ కమిటీ హాల్ లో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పి.సి.సి అధ్యక్షులు వి.హనుమంతరావు, జిహెచ్ఎంసి బాగ్ అంబర్పేట్ డివిజన్ శానిటేషన్ ఇంచార్జ్ హేమలత,అంబర్పేట్ ఎస్ఐ మౌనిక, మహిళా కాంగ్రెస్ స్టేట్ సెక్రటరీ డి శైలజ, ఖైరతాబాద్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ వెంకటమ్మ, అంబర్పేట్ ఏ బ్లాక్ ప్రెసిడెంట్ ప్రసన్న, అంబర్పేట్ డివిజన్ ప్రెసిడెంట్ కవిత, డ్వాక్రా మహిళా సంఘాలు పారిశుద్ధ కార్మికులతో కలిసి కేక్ కట్




చేశారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ వివిధ రంగాలలో కృషి చేసిన జిహెచ్ఎంసి శానిటేషన్ విభాగం ఇంచార్జ్ హేమలత, అంబర్పేట్ ఎస్సై మౌనిక,డ్వాక్రా, పారిశుద్ధ కార్మికులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ పిసిసి అధ్యక్షులు వి. హనుమంతరావ మాట్లాడుతూ మహిళలను అన్ని రంగాలలో ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని,అందుకు వారికి సముచిత స్థానం కల్పించాల్సిన బాధ్యత పాలకులపై ఉందని అన్నారు. అనంతరం శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ మహిళ సాధికారతతోనే దేశాభివృద్ధి ఉందని, అందుకు తగిన విధంగా మహిళలకి ప్రోత్సాహాన్ని అందించాలని కోరారు. మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్నారు. అందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. అలాగే దేశ సంరక్షణలో కూడా మహిళలు భాగస్వామ్యులు అయినందుకు ఒక మహిళగా ఎంతో గర్వంగా ఉందని తెలిపారు. మహిళలని వెన్నుదట్టి ప్రోత్సహిస్తున్న పురుషులకు కూడా ధన్యవాదాలు తెలియజేశారు.

## "ఆదర్శకిరణం" మాస పత్రిక ఆధ్వర్యంలో

### ఘనంగా మహిళా దినోత్సవం..

ప్రజావినికిడి, (ముషిరాబాద్):
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని త్యాగరాయగాన సభలో "ఆదర్శ కిరణం' మాస పత్రిక ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్




చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్,సికింద్రాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు గుండగోని భరత్ గౌడ్, బీసీ కమిషన్ సభ్యురాలు బాల లక్ష్మి, బద్దం ధనంజయ గౌడ్, హిమాయత్ నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్,గడ్డమీది అనురాధ గౌడ్,గౌడ సంఘం హాస్టల్ అధ్యక్షులు చక్రవర్తి గౌడ్,డాక్టర్ సువర్ణ, విజయ భాస్కర్, పత్రికా సంపాదకులు వంగాల సుజాత, బాలరాజ్ గౌడ్ తో పాటు సలహాదారులు దాసి సాంబయ్య,ఎం రామ్మోహన్ గౌడ్ పాల్గొన్నారు. వీరితో పాటు 60 మంది మహిళలకు సంస్థ వారు జూట్ బ్యాగులను అందజేశారు. ఆదర్శ సంస్థలను విజయవంతంగా నడిపిస్తున్న వంగాల సుజాత,బాలరాజ్ గౌడ్ లను శాలువాతో సత్కరించి మెమెంటోను అందజేసి అభినందించారు.

## బాలాజీ నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ సొసైటీ మహిళా భవనం ప్రారంభోత్సవం

### పాల్గొన్న:ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి..



ప్రజావినికిది,(ఎల్బీనగర్):
శనివారం రోజు ఎల్బీనగర్ శాసనసభ్యులు సుధీర్ రెడ్డి మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ సొసైటీ మహిళా భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ శాసనసభ్యులు సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఇట్టి మహిళా భవనం కోసం నిధులు మంజూరు చేసినందుకు సుధీర్ రెడ్డ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే పలు సమస్యలను సుధీర్ రెడ్డి గారి దృష్టికి తీసుకొచ్చారు. దానిలో భాగంగా డ్రైనేజీ వ్యవస్థ అసంపూర్తిగా ఉందని నూతన డ్రైనేజీ పనులు మంజూరు చేయాలని,కొంతమేర అలాగే రోడ్డు వెడల్పు చేయాలని,ట్రంక్ లైన్ వ్యవస్థ మధ్యలోనే ఆగిపోవడం జరిగింది అని కోరారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, తప్పకుండా దశలవారిగా అభివృద్ధి పనులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ముందుగా డ్రైన్స్ నిర్మాణం చేపట్టి అనంతరం రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే ట్రంక్ లైన్స్ పనులు కూడా ప్రారంభించడం జరుగుతుంది అని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే మీ యొక్క కాలనీ నందు ఉన్న పార్క్ కూడా అతి త్వరలో అందుబాటులోకి తీసుకొనిరావడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి,మాన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి,టంగుటూరి నాగరాజు,జక్కిడి రఘువీర్ రెడ్డి,చంద్రారెడ్డి,నాగార్జున రెడ్డి,కాలనీవాసులు కొండారెడ్డి,మోహన్ రెడ్డి,వెంకటేశ్వర్లు,శ్రీనివాస్ గౌడ్,పరశురాం,శంకర్ రెడ్డి కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వనస్థలిపురంలోని రెడీ టు సర్వ్ ఫౌండేషన్ ఫ్రీ ఓల్డ్ ఏజ్ హోమ్ నందు వైద్య పరికరాల ప్రారంభోత్సవం





ప్రజావినికిది,(ఎల్బీనగర్):వనస్థలిపురంలోని రెడీ టు సర్వ్ ఫౌండేషన్ ఫ్రీ ఓల్డ్ ఏజ్ హోమ్ నందు వైద్య పరికరాల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎల్బీనగర్ గౌరవ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు వచ్చి ప్రారంభించి మాట్లాడుతూ, హాస్పిటలైజైన వారికోసం రెడీ టు సర్వ్ ఫౌండేషన్ వారు ఉచితంగా పేషంట్ అప్ అండ్ డౌన్ బెడ్స్, ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్స్,వీల్ చైర్స్,వాకర్స్ పూర్తి ఉచితంగా అందజేయడం జరుగుతుంది మీకు అవసరం ఉన్నన్ని రోజులు వాటిని వాడుకొని అవసరం తీరిన తర్వాత తిరిగి ఇవ్వవచ్చును. మీకు వారి సేవలు నచ్చితే డొనేషన్ చేయవచ్చు,అదేవిధంగా మీ వద్ద నిరుపయోగంలో ఉన్న హాస్పిటల్ బెడ్స్ కానీ,వీల్ చైర్స్ కానీ,ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్స్, మొదలగు వారికి ఇస్తే వారు నలుగురుకి ఉపయోగపడేలాగా చేస్తారు. దయచేసి వనస్థలిపురం డి మార్ట్ వెనుక గల రెడీ టు సర్వ్ ఫ్రీ ఓల్డ్ ఏజ్ హోమ్ని సంప్రదించగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడీ టు సర్వ్ ఫౌండేషన్ ఛైర్మెన్ పెద్ద శంకర్,భారస పార్టీ యువ నాయకులు సొంటి చంద్రశేఖర్ రెడ్డి,యువత కమిటి అధ్యక్షులు శివ నేత,బతుకమ్మ ఫేమ్ హీరో విజయ్ భాస్కర్,భాస్కర్ సాగర్,సంపత్,బ్లడ్ డోనర్ నాగమోహన్,శ్రీదేవి,చేపూరి శంకర్,గద్దె విజయనేత,ప్రకాష్,విక్రమ్,గణేష్,వినోద్ మామచరణ్,నవీన్,లింగ,దత్త,సూర్య,రవితేజ,మహేష్,శైలజ,విజయలక్ష్మి,వరలక్ష్మి,ఉమా,హసీనా,అరుంధతి మొదలగు వారు పాల్గొనడం జరిగింది.

## రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థి మృతి..

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదం. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వి ఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి బీటెక్ విద్యార్థి కేతావత్ నాను శనివారం ఉదయం గుర్తు తెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. అది వాహనంపై వెళ్తున్న మరో ఇద్దరికి తీవ్ర గాయాలు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## బిజెపి కార్యాలయంలో ఘనంగా

### అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి కుత్బుల్లాపూర్ గ్రామం బీజేపీ కార్పొరేటర్ కార్యాలయం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగాజరిగాయి. ఈసందర్భంగానిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొని డివిజన్ లోని మహిళలకు శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ తారా చంద్రారెడ్డి. ఈ కార్యక్రమం లో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు,ఝాన్సీ,పద్మారెడ్డి,బాబీనీలా,నాగమని,కృష్ణవేణి,వాని,లక్ష్మి, రాధ,సోనీ,అనిత,దీపిక, వీరారెడ్డి,నార్లకంటి దుర్గయ్య,నార్లకంటి ప్రతాప్,నల్లనాగుల కృష్ణ,పెద్దింటి సాయిలు,సురేష్ గౌడ్,సైదులు,సతీష్ చక్రవర్తి,వేముల రమేష్,ప్రసాద్ శర్మ,పాపయ్య,సందీప్ గౌడ్,మహేష్ గౌడ్,మహేష్,శ్రావణ్,శివ తదితరులు పాల్గొన్నారు.

## "ఐ లవ్ లింగోజిగూడా" లోగో ఆవిష్కరణ :ఎమ్మెల్యే సుదీర్‌రెడ్డి..

**ప్రజావినికిది,(లింగోజిగూడా):**
శనివారంరోజు లింగోజిగూడా డివిజన్ పరిధిలోని ప్రియదర్శిని పార్క్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన "ఐ లవ్ లింగోజిగూడా" లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి గారు మాట్లాడుతూ గతంలో(3 అక్టోబర్ 2023) నాగోల్ %శ% రోడ్ వద్ద "ఐ లవ్ నాగోల్" లోగో కాన్సెప్ట్ కు మద్దతుగా ప్రజల అభిప్రాయన్ని ఫేసు బుక్ ద్వారా



సెకరించడం జరిగింది. వారి అభిప్రాయం మేరకు నాగోల్ లో అప్పట్లో ఏర్పాటు చేయడం జరిగింది. దానికి మంచి స్పందన రావడంతో అదే ప్రేరణతో ఈరోజు లింగోజిగూడ ప్రియదర్శిని పార్క్ వద్ద "ఐ లవ్ లింగోజిగూడా" లోగోను ఆవిష్కరించడం జరిగింది. రాబోయే రోజుల్లో అన్ని డివిజన్లలో ఇటువంటి లోగోలను ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్,నియోజకవర్గ పరిధిలోని పార్టీ సీనియర్ నాయకులు,డివిజన్ల అధ్యక్షులు,కమిటీ సభ్యులు,ఉద్యమకారులు,మహిళలు,పార్టీ అభిమానులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## ప్రపంచ మహిళా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నపవన్ కుమార్..

ప్రజావినికిడి,(ఎల్బీనగర్)
శనివారంరోజు ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ సహకారంతో డివిజన్ బీజేపీ అధ్యక్షుడు మంచి రాజేష్ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం



జరిగింది. అనంతరం డివిజన్ మహిళా నాయకులు ఆడపడుచులకు నాయికోటి పవన్ కుమార్ శాలువాతో సత్కరించి చీరలు పంపిణీ చేశారు. అనంతరం కార్పొరేటర్ పవన్ కుమార్ మాట్లాడుతూ, అక్కచెల్లెలకు ఆడపడుచులందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు మరింత అభివృద్ధి చెందాలని మహిళా శక్తిని చాటి చెప్పాలని కొనియాడారు. ఈ దేశం మహిళల చేతిలోనే భద్రంగా వుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళా నాయకులు ఆడపడుచులు,బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# డివిజన్ అభివృద్ధికి ఎల్లవేళలా సంసిద్ధంగా ఉంటాను

**..బిఆర్ఎస్ పార్టీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్...**

**ఓర్పు, ఓపిక, సహనం కలగలసిన విజనరీ లీడర్ మన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్: కాలనీ వాసులు..**





ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): 125 - గాజులరామారం డివిజన్ కమలమ్మ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కి "సన్మాన సభ" నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానము నెరవేర్చడమే కాదు, నియోజకవర్గ అభివృద్దే తన ధ్యేయమని అన్నారు. గత పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేశామని, చేసిన అభివృద్ధిని చూసి మూడవసారి భారీ మెజార్టీతో నన్ను గెలిపించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు రుణపడి ఉంటానన్నారు.ఓర్పు, ఓపిక,సహనం కలగలిసిన విజనరీ లీడర్ మన ఎమ్మెల్యే..కాలనీవాసులు..ఎన్నికల సమయంలో నాయకులు వచ్చి వాగ్దానాలు చేస్తూనే ఉంటారని మొదట్లో అనుకున్నాం.కానీ తన మాటల్లో కాదు.చేతల్లో సంక్షేమాన్ని చూపి కాలనీని ఎంతో అభివృద్ధి చేసిన విజయనరీ లీడర్ మన ఎమ్మెల్యే..ఓర్పు, ఓపిక,సహనం కలవలసిన నాయకులు మన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్.ఈ కార్యక్రమంలో కమలమ్మ నగర్ అధ్యక్షులు రమణారెడ్డి,సంక్షేమ సంఘం సభ్యులు కోటేశ్వరరావు, సింహాచలం,ప్రసాద్ రావు,గంగిరెడ్డి, నాగిరెడ్డి,పాక్స్ డైరెక్టర్ పరిషే శ్రీనివాస్ యాదవ్,గాజుల రామారం డివిజన్ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి,సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్,అడ్వకేట్ కమలాకర్,చెట్ల వెంకటేష్,చిన్నా చౌదరి,బోయిని మహేష్,సుంకరి చందు,తారా సింగ్,శివ నాయక్,ప్రవీణ్ చారి,ఆసిఫ్,ఎండీ మోసిన్,ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు సంధ్యారెడ్డి, మహిళా నాయకురాలు దుర్గ, పార్వతి,ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..




ప్రజావినికిడి,(ఎల్బీనగర్):మార్చ్8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఎల్బీనగర్ లోని శ్రీ దుర్గా భవాని మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి మహిళలందరూ ఆటపాటలతో సంబరంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ,మహిళలు లేనిది సృష్టి లేదని ఇలాంటి మహిళలకు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.మాహిళలు రాజకీయలతో పాటు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని తెలిపారు.అలాగేప్రతి మహిళా సమాజంలో స్త్రీ ల హక్కులు తెలుసుకోవాలన్నారు.ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అలాగే తెలంగాణ లో షీ టీమ్స్ సేవలు మరింత విస్తరించాలన్నారు.మహిళలపై ఎలాంటి అఘాయిత్యాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఎంతైనా ఉందని తెలిపారు.చట్టసభల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించే విధంగా ప్రతి ఒక్క మహిళ పోరాటం చేయాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీలత,సుజాత,విజయ, పద్మ,అండాలు,రమాదేవి, మౌనిక,ధనలక్ష్మి, దివ్య,రాణి,సత్యవతి, లక్ష్మీ పలువురు పాల్గొన్నారు.

# ఎస్‌హెచ్‌ఎంవి ఫౌండేషన్ గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని అందుకున్న ప్రముఖులు..




ప్రజావినికిడి,(హైదరాబాద్): భాషలకు సేవలను అందించిన వారికి ఎస్‌హెచ్‌ఎంవి ఫౌండేషన్(గుండాల రాఘవేందర్,కవి సంగం త్రిపాఠి) కి డాక్టరేట్ ను ప్రధానం చేసింది. ఎస్‌హెచ్‌ఎంవి ఫౌండేషన్ భారతీయ భాషలను ప్రచారం చేయడం,భారతీయ కళలను అదేవిధంగా సంస్కృతిని ముందుకు తీసుకెళ్లడం సంస్థ ప్రధాన లక్ష్యం.డాక్టర్ గుండాల రాఘవేందర్ (తెలంగాణ) అలాగే డాక్టర్ కవి సంగం త్రిపాఠి (మధ్యప్రదేశ్) కి గౌరవ డాక్టరేట్ అందించడం సంస్థకు చాలా గర్వంగా ఉందని సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ గుండాల విజయ్ కుమార్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా గుండాల విజయ్ కుమార్ మాట్లాడుతూ,వీరు భాషలను ప్రచారం చేయడం,వేలాది మంది పిల్లలకు భాషలను బోధించారని,భాషను కాపాడటానికి చేసిన కృషికి,దేశ సేవ కొరకు గానూ సంస్థ గౌరవ డాక్టరేట్ ఇవ్వడం జరిగిందన్నారు.ఇది నా అదృష్టమని అన్నారు.అదేవిధంగా ముందు తరాలు కూడా వీరిని ఆదర్శంగా తీసుకొని దేశభాషలను,దేశ కళలను,దేశ సంస్కృతిని కాపాడుతారని కోరుకుంటున్నానని తెలిపారు.డాక్టర్ ధర్మ ప్రకాష్ వాజ్‌పేయి, ప్రదీప్ మిశ్రా అజనబి, గణేష్ శ్రీవాస్తవ్, రాజకుమారి మొదలైన ప్రముఖులు అభినందించారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్ఫూర్తితో సాధన కోసం పోరాడుదాం..






ప్రజావినికిడి,(హయత్ నగర్): భారత జాతీయ మహిళా సమాఖ్య రంగారెడ్డి జిల్లాలోని హయత్ నగర్ మండల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం నీ హయత్ నగర్ మండల,భారత జాతీయ,మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సుజాత అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్గొని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జండా ఆవిష్కరణ చేసిన రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి,పై మీద జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళల జీవన పరిస్థితుల మెరుగు కోసం ఆరోగ్య హక్కులు మహిళలకు రక్షణ పనిగంటల తగ్గింపు కొరకు నిర్వహించిన మహిళా పోరాటాల ద్వారా సాధించిన ఘన విజయాన్ని మహిళా దినోత్సవం గా ఒప్పుకోవడం లింగ సమానత్వం వెనక్కి వెళ్తుందని మహిళలపై దాడులు పెరుగుతున్నాయని అట్లాగే మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ స్ఫూర్తి సమానత్వం విలువలు మరుగున పడ్డాయని భేటీ పడావో బేటి బచావో వంటి నినాదాలు కాగితాలకే పరిమితమయ్యాయని మహిళల పైన దాడులు అత్యాచారాలు పెరుగుతున్నాయని నిందితులను బహిరంగంగా సమర్ధించడం లాంటివి జరుగుతున్నాయని మనకు కండ్లకు కట్టినట్టుగా మణిపూర్ బిల్ కిస్ భాను సంఘటన, లాంటివి చూశాము వారు న్యాయం కోసం ఏళ్ల తరబడి పోరాడాలసినటువంటి దుస్థితి చూస్తున్నాము అట్లాగే జిల్లా అధ్యక్షురాలు అరుణ హయత్ నగర్ మండల పార్టీ కార్యదర్శి శ్రీదేవి లు మాట్లాడుతూ ఈరోజు మద్యం మత్తుకి బానిసలు అవుతున్న భావితరాలను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వాలది మంచినీరు దొరకవు గాని మద్యం మాత్రం విచ్చలివిడిగా దొరుకుతుంది రాబోయే భవిష్యత్తులో సంఘాన్ని బలోపేతం చేయడంలో కృషి చేయాలని మహిళలకు కూడా,మగవారి, తోపాటు,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అట్లాగే మహిళలు సమాజంలో సగ భాగంలో ఉన్న ఇంకా చిన్న చూపుకే గురి అవుతున్నారు స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అవుతున్న ఇంకా స్త్రీకి స్వేచ్ఛ లేదన్నారు అర్ధరాత్రి కాదు పట్టపగలే తిరగలేని పరిస్థితి నేడు చూస్తున్నాము చిన్నపిల్లల దగ్గర నుంచి 65 సంవత్సరాల అవ్వ వరకు అత్యాచారాలకు గురి అవుతూనే ఉన్నారు వీటన్నిటిని అరికట్టాలంటే ఇంకా కఠినమైన చట్టాలు రావాలని మహిళా సమాఖ్యగా డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సరూర్నగర్ మండల కార్యదర్శి, కమలమ్మ,హయత్ నగర్ మండల ప్రధాన కార్యదర్శి సరిత , నాయకులు మమత అలివెలి,దీపిక,అనిత,సరిత, కవిత శివాజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## సైదాబాద్ లో బీజేపీ భాగ్యనగర్ మహిళా మోర్చా అధ్యక్షురాలు

# మంజుల రెడ్డి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకలు..



ప్రజావినికిది,(సైదాబాద్): మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ సమాజ మార్పు కోసం పాటు పడుతున్నారని నగర్ మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ ఛందర్జీ అన్నారు.

సైదాబాద్ లో బీజేపీ భాగ్యనగర్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజుల రెడ్డి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలు అందించిన వారిని ఘనంగా సత్కరించారు.ఆకాశంలో సగం%ొ%

అవకాశాల్లో సగం.. అన్నింటా సగం..

అంటూ ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకల సంబరాలు అంగరంగ వైభంగా జరుపుకుంటున్నాం. విధిరాతను ఎదిరించి ఆత్మగౌరవానికి ప్రతీక నిలుస్తూ..ఎందరో నారీమణులు చరిత్రలో తమకంటూ ఓ స్థానాన్ని సాధించుకున్నారు. 'మహిళల స్థితిగతులు బాగుపడనిదే సమాజం అభివృద్ధి చెందదు.ఏ పక్షి అయినా ఒక రెక్కతో ఎగరలేదు' అన్న స్వామి వివేకానంద మాటలు మరోసారి స్మరిస్తూ.. 'జయహో..జనయిత్రి' అంటూ ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళామూర్తులకు శు భాకాంక్షలు తెలిపిన భాగ్య నగర్ జిల్లా మహిళా మొర్చా అధ్యక్షురాలు మంజుల రెడ్డి.

ఈ కార్యక్రమంలో సైదాబాద్ కార్పొరేటర్ కొత్త కాపు అరుణ రవీందర్ రెడ్డి,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి వీరేందర్ బాబు యాదవ్,నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చంద్ర జి,శైలజ సురేందర్ రెడ్డి,దస్తత లక్ష్మి,అనురాధ, రేణుక,తులసి,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో వ్యక్తి మృతి


## నుజ్జు నుజ్జు గా డెడ్ బాడీ

**శంషాబాద్ జాతీయ రహదారి పై మదన పల్లి వద్ద ఘటన -కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**



ప్రజావినికిడి,(హైదరాబాద్): ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా డెడ్ బాడీ నుజ్జునుజుగా మారింది. వివరాల్లోకెళ్తే రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని మదనపల్లి వద్ద జాతీయ రహదారిపై ప్రమాదంలో మృతి చెందారని సమాచారం అందడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకోవడం జరిగిందని పోలీసు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదం జరిగిందని ఓ వ్యక్తి సమాచారం ఇవ్వడంతో ఎస్ హెచ్ ఓ శంషాబాద్ సూచనల మేరకు విజయ్ శంకర్ ఎస్ పి ఓ పాటు పెట్రోల్ మొబైల్ తో పాటు -%×% ఏరియా లో పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తుండగా సుమారు రాత్రి 00:54 గంటలకు, మదనపల్లి గ్రామ పరిధి లో, ఎన్ ఎచ్ -44 రోడ్డు పై శంషాబాద్ నుండి షాదనగర్ వైపు వెళ్ళే దారిలో ఒక మగ వ్యక్తి ఆక్సిడెంట్ అయి చనిపోయి ఉన్నాడు అని డైల్ 100 ఫోన్ కాల్ రాగా, , విజయ్ శంకర్ ఎస్ పి ఓ ట్రాఫిక్ హైవే పెట్రోల్ మొబైల్ 2 సహాయంతో హనుమాన్ టెంపుల్ దగ్గర మదనపల్లి గ్రామ పరిధి లో, ఎన్ ఎచ్ -44 రోడ్డు పై శంషాబాద్ నుండి షాదనగర్ వైపు వెళ్ళే దారిలో ఒక మగ వ్యక్తి చనిపోయి వున్నాడు, అట్టి వ్యక్తి వయస్సు 35. అతనిని ఏదో గుర్తు తెలియని వాహనం యొక్క డ్రైవరు తన వాహనాన్ని అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ అట్టి గుర్తుతెలియని వ్యక్తి కి టక్కర్ ఇవ్వగా, అట్టి గుర్తు తెలియని అక్కడికే చనిపోయాడని , అట్టి చనిపోయిన వ్యక్తి పై పెద్ద పెద్ద వాహనాలు వెళ్లడంతో అతనిని గుర్తు పట్టా రాకుండా మొహం మొత్తం పగిలిపోయి వున్నదని . పిర్యాదిదారుడు అట్టి గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తమ్ ఉస్మానియా జనరల్ ఆస్పత్రి మార్చురీకి తరలించి, తగు చర్య నిమిత్తం పి యస్ కు వచ్చి అవసరమైన చర్యలు తీసుకోవాలని అభ్యర్ధించారు.ఇట్టి పిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# బంగారం స్మగ్లింగ్ కేసు.. సినీ నటి రన్యారావుకు డీఆర్ఐ కస్టడీ







బెంగళూరు మార్చి,8ప్రజావినికిడి,

దుబాయ్ నుంచి బంగారు బిస్కెట్లు తీసుకొస్తూ బెంగళూరు విమానాశ్రయంలో పట్టుబడిన సినీ నటి రన్యారావు (34)ను డీఆర్ఐ (డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్) కస్టడీకి అప్పగిస్తూ కోర్టు నిన్న ఆదేశాలు జారీచేసింది. రన్యారావు నుంచి డీఆర్ఐ అధికారులు ఇప్పటి వరకు 14.2 కేజీల బంగారు బిస్కెట్లు, రూ. 2.06 కోట్ల విలువైన వజ్రాలు, రూ. 2.67 కోట్ల విలువైన నగదును స్వాధీనం చేసుకున్నారు. రన్యారావు గత ఆరు నెలల్లో 27 సార్లు దుబాయ్ వెళ్లినట్టు అధికారులు గుర్తించారు. అలాగే, సౌదీ అరేబియా, అమెరికా, పశ్చిమాసియా, ఐరోపా దేశాలకు కూడా ప్రయాణించినట్టు తేలింది. అంతేకాదు, రన్యారావుకు సంఘ విద్రోహ శక్తులతోనూ సంబంధాలు ఉన్నట్టు గుర్తించిన అధికారులు ఆ కోణంలోనూ ఆమెను ప్రశ్నిస్తున్నారు. కాగా, బెయిలు కోసం ప్రత్యేక న్యాయస్థానంలో ఆమె పెట్టుకున్న పిటిషన్‌ను న్యాయమూర్తి కొట్టివేశారు. కాగా, కర్ణాటక డీజీపీ డాక్టర్ కె.రామచంద్రరావు నటి రన్యారావుకు సవతి తండ్రి. రన్యాకు నాలుగు నెలల క్రితమే వివాహం జరిగింది. పెళ్లయ్యాక భర్తతో కలిసి ఉంటోందని, వారు ఏం చేస్తున్నారన్న విషయం తనకు తెలియదని ఇటీవల ఆయన చెప్పారు.

# మీ అంచనాలను అందుకోలేనుకుంటే నా సినిమా చూడొద్దు : నాని




నా 16ఏళ్ల సినీ కెరీర్‌లో 'దయ చేసి ఈ సినిమా చూడండి' అని నేనెప్పుడూ అడిగింది లేదు. కానీ, ఈ చిత్ర విషయంలో ఆ మాట అడుగుతున్నా. ఎందుకంటే ఇలాంటి మంచి సినిమాని ప్రేక్షకులెవరూ మిస్సవ్వకూడదని నా కోరిక. ఇది మీ అంచనాలను అందుకోలేదు అనిపిస్తే రెండు నెలల్లో విడుద కానున్న నా 'హిట్ 3'ని ఎవరూ చూడొద్దు అని నాని అన్నారు. ఆయన సమర్పణలో ప్రియదర్శి ప్రధాన పాత్ర నటించిన చిత్రం 'కోర్ట్: స్టేట్ వర్సెస్ ఎ నోబడీ'. రామ్ జగదీశ్ తెరకెక్కించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మాత. హర్ష్ రోషన్, శ్రీదేవి జంటగా నటించారు. ఈ నెల 14న థియేటర్లలో విడుదల కానుంది. శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లో జరిగిన ప్రీరిలీజ్ వేడుకలో ఈ చిత్ర ట్రైలర్‌ను నాని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకులు మోహనకృష్ణ ఇంద్రగంటి, నాగ్ అశ్విన్, ప్రశాంత్ వర్మ, శ్రీకాంత్ ఓదెల, శైలేశ్ కొలను, శౌర్యువ్ తదితరులు పాల్గొన్నారు. నాని మాట్లాడుతూ.. ఈ రోజుల్లో సినిమాల్లోకి దూరిపోయి.. అందులోని పాత్రలకు ఎమోషన్‌తో కనెక్ట్ అయిపోయి.. వాటితోపాటు నవ్వి, ఏడ్చి.. ఆ చిత్ర ప్రపంచం లోకి తీసుకెళ్లే కథలు బాగా తగ్గిపోయాయి. కానీ, అలాంటి అనుభూతిని 'కోర్ట్'తో నేను పొందగలిగా. ఇప్పుడా అనుభూతిని ప్రేక్షకులని పొందాలన్నది నా తాపత్రయం. ఎందుకంటే ఇలాంటి మంచి సినిమాని తెలుగు ప్రేక్షకులెవరూ మిస్సవ్వకూడదని నా కోరిక. అందుకే ఇంతగా బతిమలాడుతున్నా. సినిమా చూశాక ప్రతి ఒక్కరూ మంచి సినిమా చూశామనే గర్వంతో బయటకు వస్తారు. ఇది మీ అంచనాల్ని అందుకోలేదు అనిపిస్తే మరో రెండు నెలల్లో విడుదల కానున్న 'హిట్ 3'ని ఎవరూ చూడొద్దు. ఇంతకంటే బలంగా నేనేమీ చెప్పలేను. ఎందుకంటే దీనికన్నా 10రెట్లు ఎక్కువగా 'హిట్ 3'పై ఖర్చు పెట్టా. ఈ నెల 14 వరకే 'ఈ సినిమా చూడమని అందరికీ చెప్తా. ఆ తర్వాత నుంచి మీరే ఆ మాట ప్రతి ఒక్కరికీ చెప్తారు" అన్నారు.

# ఫుల్‌టైమ్ టాలీవుడ్‌కి జాన్వీకపూర్



రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా ఫ్యాన్స్ తలచుకుంటే ట్రెండింగ్‌కి కొదవా అన్నట్టుంది పరిస్థితి. నిన్నటి నుంచి ఏక్‌ధమ్ ట్రెండ్ అవుతూనే ఉన్నారు జాన్వీ కపూర్. ఇంతగా ట్రెండ్ కావడానికి బర్త్ డే సెలబ్రేషన్స్ మాత్రమే రీజనా.. అంటే.. అదేంటి గురూ అలా అంటున్నారు.. నెక్ట్స్ టాలీవుడ్‌ని ఏలేది ఆ అమ్మాయే అని అంటున్నారు ఫ్యాన్స్. చుట్టమల్లే చుట్టేసింది మన జాన్వీ కపూర్. మొన్న మొన్నటిదాకా బాలీవుడ్‌కే పరిమితమైనా.. ఏనాడూ ఆమెని పొరుగమ్మాయిలా చూడలేదు మనవాళ్లు. తెలుగు సినిమాలు చేసేయ్ అమ్మా అని బుజ్జగిస్తూనే ఉన్నారు. ఆ మాటలు విన్న శ్రీదేవి తనయ దేవరతో ఎంట్రీ ఇస్తే సినిమా బ్లాక్‌బస్టర్ టాక్ తెచ్చుకుంది. దేవరలో జాన్వీని చూసి మా తంగం అనుకున్నారంతా. దేవర సెకండ్ పార్టు కోసం ఆల్రెడీ 2026లో కాల్షీట్ కేటాయించేశారు ఈ బ్యూటీ. ఇప్పుడు మాత్రం రామ్‌చరణ్ సినిమా షూటింగ్‌తో యమా బిజీగా ఉన్నారు. ఈ సినిమా నుంచి వచ్చిన జాన్వీ లుక్ అదిరిందంటున్నారు అభిమానులు. ఆర్సీ 16 షూట్ కంప్లీట్ కాగానే అల్లు అర్జున్ – అట్లీ సినిమా యూనిట్‌తో జాయిన్ అవుతారట శ్రీదేవి తనయ. ఐకాన్ స్టార్ పక్కన అద్భుతమైన రోల్ కుదిరిందంటూ హ్యాపీగా ఉన్నారట జాన్వీ. డ్యాన్సుల్లో బన్నీని ఈక్వెల్ చేయడానికి ఇప్పటి నుంచే కాసింత స్పెషల్‌గా శ్రద్ధ పెడుతున్నారట. తెలుగులో ఒకటికి మూడు సినిమాలు చేతిలో ఉన్నాయి జాన్వీకి. ముగ్గురు లీడింగ్ హీరోల మూవీస్‌లో చేస్తున్నారు. సో, అడపాదడపా బాలీవుడ్ మూవీస్ చేసినా, ఫుల్ టైమ్ తెలుగుకే అలాట్ చేసేయాలని ఫిక్స్ అయిపోయినట్టున్నారు సిల్వర్‌స్క్రీన్ తంగం.

# రెండేళ్లు సినిమాలకు దూరం :కియారా అద్వానీ



కియారా అద్వానీ తల్లి కాబోతోంది. ఆమె ఇప్పుడు గర్భవతి. ఆమె, భర్త సిద్ధార్థ్ మల్హోత్రా ఇటీవలే సోషల్ మీడియా ద్వారా ఈ గుడ్ న్యూస్ ని షేర్ చేసుకున్నారు. రెండేళ్ల క్రితం పెళ్లి చేసుకున్న ఈ జంట ఇప్పుడు తల్లితండ్రులు కాబోతున్నారు. కియారా అద్వానీ చేతిలో చాలా సినిమాలు ఉన్నాయి. అయితే ఇప్పటికే సగం షూటింగ్ పూర్తి చేసుకున్న చిత్రాలు, దాదాపు షూటింగ్ పూర్తి అయిన సినిమాలు మినహాయిస్తే మిగతా సినిమాల నుంచి తప్పుకుంది. త్వరలోనే మొదలు కావాల్సిన డాన్ 3 సినిమాని వదులుకుంది. ఆమె స్థానంలో మరో హీరోయిన్ ని తీసుకోనున్నారు. కియారా అద్వానీ మరో రెండేళ్లు సినిమాలకు దూరంగా ఉంటుందట. బాబు లేదా పాప పుట్టిన తర్వాత కొంత విశ్రాంతి తీసుకుంటుందట. ఆ తర్వాత రీఎంట్రీ ఉంటుంది అని ఆమె టీం చెబుతోంది. కియారా భర్త సిద్ధార్థ్ మల్హోత్రా బాలీవుడ్‌లో హీరోగా కొంత గుర్తింపు తెచ్చుకున్నారు. కానీ ఆమె భర్త కన్నా కియారానే హీరోయిన్‌గా పాపులర్.

# జటాధరలో సోనాక్షి సిన్హా



తెలుగు సినిమాల్లో నటించేందుకు బాలీవుడ్ తారలు ఆసక్తి చూపిస్తున్నారు. ప్రియాంకా చోప్రా, అలియాభట్, దీపికా పదుకొణె, జాన్వీకపూర్, అనన్యపాండే వంటి భామలు ఇప్పటికే తెలుగు సినిమాల్లో నటించి అలరించారు. ఇప్పుడు వీరి జాబితాలో సోనాక్షి సిన్హా చేరారు. డిఫరెంట్ కాన్సెప్ట్‌లతో బీటౌన్‌లో హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు సోనాక్షి. ఇటీవల 'హీరామండి'తో అల రించిన ఆమె టాలీవుడ్ ఎంట్రీకి సిద్ధమయ్యారు. సుధీర్‌బాబు హీరోగా నటిస్తోన్న 'జటాధర'తో ఆమె తెలుగులోకి అడుగుపెడుతున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్రబృందం శనివారం పోస్టర్ విడుదల చేసింది. ప్రస్తుతం ఇది ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. పాన్ ఇండియా సినిమాగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. వెంకట్ కల్యాణ్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రేరణ అరోరా సమర్పణలో సుధీర్‌బాబు ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మితమవుతోంది. 'శాస్త్రీయ, పౌరాణిక అంశాల మేళవింపుతో ఈ కథను రాశారు. ఈ రెండు జానర్స్‌కు చెందిన ప్రపంచాల్ని వెండితెరపై చూస్తున్నప్పుడు ప్రేక్షకులు ఓ సరికొత్త అనుభూతి పొందుతారని సుధీర్‌బాబు తెలిపారు.

# ఘనంగా పాడేరు 12వ మైలు టీజర్ లాంచ్ కార్యక్రమం !!!

ప్రజావినికిది,(సినిమా)

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం పాడేరు శ్రీ మోదకొండమ్మ తల్లి ఆశీసులతో సాయి లక్ష్మీ గణపతి మూవీ క్రియేషన్స్ బ్యానర్ పై సత్యం రాజేష్, శ్రవణ్ , కాలకేయ ప్రభాకర్ ప్రధాన పాత్రల్లో ఎన్. కె దర్శకత్వంలో గ్రంధి త్రినాధ్ ప్రొడ్యూసర్ గా లోతేటి కృష్ణ కో ప్రొడ్యూసర్ గా సుహాన హీరోయిన్ గా నటిస్తోన్న చిత్రం షూటింగ్ మరియు పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ పూర్తి అయ్యాయి, ప్రేక్షకులు ఎంటర్టైన్ అయ్యే అనేక అంశాలతో దర్శకుడు ఎన్. కె ఈ సినిమాను నిర్మించారు. ఈ చిత్ర టీజర్ రిలీజ్ కార్యక్రమంలో ఘనంగా జరిగింది, ఈ ప్రోగ్రామ్ లో చిత్ర యూనిట్ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సత్యం రాజేష్ మాట్లాడుతూ...

డైరెక్టర్ ఎన్.కె గారు సినిమాను బాగా డీల్ చేశారు, సినిమాను ఎక్కడా గ్యాప్ లేకుండా నిరంతరం కృషి చేస్తూ అందంగా తీర్చి దిద్దారు. నిర్మాత త్రినాధ్ గారు సినిమాను మంచి ప్రొడక్షన్ వాల్యూస్ తో తీశారు, సుహాన తెలుగు రానప్పటికీ బాగా నటించింది. పాడేరు 12వ మైలు సినిమాలో నేను శ్రవణ్, ప్రభాకర్ గుర్తిండిపోయే రోల్స్ చేశాం, త్వరలో ఈ సినిమా మీ ముందుకు రాబోతోంది, మంచి సినిమా కోసం అందరం ఎదురు చూద్దాం అన్నారు.

శ్రవణ్ మాట్లాడుతూ...

పాడేరు 12వ మైలు కథ విన్నప్పుడు చాలా నచ్చింది, పాడేరు మొదకొండమ్మ తల్లి పవర్ ను ఈ సినిమాలో చక్కగా చూపించారు. డైరెక్టర్ ఎన్. కె గారు నిర్మాత త్రినాధ్ గారు మంచి సినిమాతో రాబోతున్నారు. ఈ సినిమాను నటించినందుకు సంతిషంగా ఉందన్నారు.

డైరెక్టర్ ఎన్. కె మాట్లాడుతూ...

నా స్నేహితుడు త్రినాధ్ నిర్మాతగా నేను డైరెక్టర్ గా మీ ముందుకు పాడేరు 12వ మైలు సినిమాతో వస్తున్నాను. సత్యం రాజేష్, ప్రభాకర్, శ్రవణ్ అందరూ నాకు బాగా సపోర్ట్ చేశారు. ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ మొదకొండమ్మ తల్లి ఆశీస్సులతో ఈ సినిమాను ముందుకు తీసుకొని వెళుతున్నాము. మాకు సపోర్ట్ చేస్తున్న అందరికి కృతజ్ఞతలు. ఈ సినిమా మీ అందరికినచ్చుతుందని నమ్ముతున్నాను అన్నారు.నిర్మాత గ్రంధి త్రినాధ్ మాట్లాడుతూ,



పాడేరు 12వ మైలు సినిమా బాగ వచ్చింది, డైరెక్టర్ ,యాక్టర్స్ అందరూ బాగా సపోర్ట్ చెయ్యడంతోనే మా సినిమా ఇంత కలర్ ఫుల్ గా ఉంది, శ్రీ పాడేరు మొదకొండమ్మ తల్లి బ్లెస్సింగ్స్ మా పై ఎప్పుడూ ఇలానే ఉండాలని, ప్రేక్షకులు, మీడియా వారు మా సినిమాను తప్పకుండా పాజిటీవ్ గా రిసీవ్ చేసుకుంటారనే నమ్మకం ఉందని అన్నారు.ఈ చిత్రానికి ఎడిటర్ శివ శర్వాని అలాగే సినిమాటోగ్రఫీ జి. అమర్ అందిస్తున్నారు ఈ మూవీ చిత్ర టైటిల్ మరియు ఫస్ట్ లుక్ త్వరలో విడుదల కానున్నాయి.గడ్డం నవీన్, షేకింగ్ శేషు, ముకేష్ గుప్త, కె.ఏ.పాల్ రాము, సూర్య,సమీర్, చిట్టిబాబు,మురళి తదితరులు ఈ సినిమాలో ముఖ్య పాత్రల్లో నటించారు.హైదరాబాద్,వైజాగ్ అలాగే పాడేరు లో అధిక భాగం షూటింగ్ జరుపుకున్న ఈ సినిమా త్వరలో ప్రేక్షకులను పలకరించడానికి థియేటర్స్ లోకి రానుంది. పీఆర్ ఈ సినిమాకు నేపధ్య సంగీతం అందించారు. నభ మాస్టర్ ఫైట్స్, కళాదర్ నృత్యాలు ఈ సినిమాకు అదనపు ఆకర్షణ కానున్నాయి.

# నటిగా నాకు అన్ని రకాల మంచి పాత్రలు చెయ్యాలని ఉంది

## : అక్షర నున్న సుజన !!!

ప్రజావినికిడి,(సినిమా):

తెలుగమ్మాయి అక్షర నున్న సుజన నటన పట్ల ఆసక్తితో సినీ పరిశ్రమలో అడుగుపెట్టింది. మొదటగా కళ్యాణ్ రామ్ 'ఎంత మంచివడవురా' సినిమాతో పెళ్లి కూతురు పాత్రలో నటించింది.ఆ తరువాత రామ్ రెడ్ మూవీలో ఇంస్పెట్టర్ సంపత్ కుమార్తె రోలో లో మెప్పించింది,ఈ మూవీ తరువాత అల్లు అర్జున్,సుకుమార్ పుష్ప సినిమాలో హీరో వదిన పాత్రలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది.అలాగే పుష్ప పార్ట్ 2 లో కూడా అక్షర పాత్ర కొనసాగుతుంది. రవితేజ సుధీర్ వర్మ కాంబినేషన్ లో వస్తోన్న రావణాసుర ఒక విభిన్న రోల్ లో నటిస్తోంది.టాలెంటెడ్ ఉంటే తెలుగు పరిశ్రమలో అవకాశాలు ఎప్పుడూ తలుపు తడుతూనే ఉంటాయి అంటుంది అక్షర. నటనకు ప్రాధాన్యం ఉన్న మరిన్ని మంచి రోల్స్ చేయాలనేది అక్షర లక్ష్యం.తనలోని ట్యాలెంట్ చూసి ఆడిషన్స్ చేసి తనకు అవకాశాలు ఇస్తున్న దర్శక నిర్మాతలకు ఈ సందర్భంగా అక్షర కృతజ్ఞతలు తెలుపుతోంది. త్వరలో మరిన్ని వైవిధ్యమైన పాత్రలతో తెలుగు ప్రేక్షకులను అలరించనుంది అక్షర పుష్ప సినిమాలో రష్మిక మందన్న కు చెల్లెలి పాత్రలో నటించింది,అలాగే అల్లు అర్జున్ కు చిన్న వదినగా నటించి మెప్పించింది, హీరోయిన్ రోల్స్ కాకుండా గుర్తింపు తెచ్చే రోల్స్ చేస్తూ ముందుకు వెళుతోంది అక్షర నున్న, తనకు క్లాసికల్ డాన్సర్ గా మంచి గుర్తిపు ఉంది, వెస్ట్రన్ డాన్స్ లో కూడా మంచి ప్రావీణ్యం ఉంది. రవితేజ రావణాసుర సినిమాలో జయరాం కుమార్తె పాత్రలో అలాగే,రెడ్ సినిమాలో రామ్ పోతినేని తో పాటు ఇన్స్పెక్టర్ సంపత్ రాజ్ కుమార్తెగా విభిన్నమైన రోల్ చేసింది, వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన



పాత్రలో వస్తోన్న సినిమాలో అక్షర ఒక మంచి రోల్ చేస్తోంది, అఖండ 2 లో కూడా అక్షర ఒక మంచి రోల్ లో కనిపించబోతోంది, సాఫ్ట్ వెర్ జాబ్ చేస్తూ కూడా సినిమాల మీద ఇష్టంతో ప్యాసనేట్ గా నటిస్తూ వస్తుంది, అలాగే మరిన్ని మంచి సినిమాల్లో నటిస్తోంది అక్షర నున్న సుజన, వాటి వివరాలు త్వరలో తెలియనున్నాయి.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613